www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
మంగళవారం 04.02.2025

# కులగణన చర్చకు కేసీఆర్ రావాలి




- బీసీలకు మేలు చేసే ప్రయత్నాలు అడ్డుకోవద్దు
- బీఆర్ఎస్ లాగా సర్వే రిపోర్టులు బీరువాల్లో దాచుకోలేదు
- కేసీఆర్, కేటీఆర్ సర్వే వివరాలు ఎందుకివ్వలేదో కవిత చెప్పాలి

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కలంజ్యోతి, హైదరాబాద్ :

కులగణనపై విమర్శల దాడిని బీసీలపై దాడిగానే భావిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అధికారంలో ఉండగా బలహీనవర్గాలకు న్యాయం చేయని బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు విమర్శలు చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. బీసీల మేలు కోసం చేసే ప్రయత్నాలను అడ్డుకోవద్దని సూచించారు. సోమవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. ఈ సర్వేను నేడు కేబినెట్ , ఆ తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెడతామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరిగా తాము సర్వేలు జరిపి ఆ లెక్కలు బీరువాలకే పరిమితం చేయడం లేదని తెలిపారు. కులగణన సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని వెల్లడించారు. కుల గణనపై చర్చించేందుకు నిర్వహించనున్న అసెంబ్లీ

మిగతా 2లో



# కల్యాణ కమనీయం

- ఘనంగా జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం
- స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కార్పొరేటర్ జగన్

2లో

# జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**ఎస్పీ అశోక్ కుమార్**



కలంజ్యోతి, జగిత్యాల : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల ( ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలు లో ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుం డా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టొద్దన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసలకు సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ముగ్గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

కలంజ్యోతి, నిర్మల్ : విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ డీఈఓ రామారావు ఉత్తర్వులు జారీ చేశారు. నర్సాపూర్ జీ ఉన్నత పాఠశాలకు చెందిన మనోహర్ రెడ్డి, మోహన్ రావులతో పాటు ప్రధానోపాధ్యాయుడు మేచినేని కిషన్ రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

5లో



# భక్త జనసంద్రం.. బాసర క్షేత్రం

కన్నుల పండువగా వసంత పంచమి వేడుకలు

కలంజ్యోతి
మంగళవారం 04.02.2025

# కులగణన చర్చకు కేసీఆర్ రావాలి

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక సమావేశానికి కేసీఆర్ రావాలని కోరుకుంటున్నామని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలని కోరుకుంటే ఆయన నేడు అసెంబ్లీకి వస్తారని అభిప్రాయపడ్డారు. కులగణనపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరి ఏంటో తెలియజేయాలని కోరారు. గుడ్డుపై ఈకలు పీకిన చందంగా బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయంలో రాజకీయపరమైన దాడి చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు చురకలంటించారు. అలాగే బీసీ సోదరులందరూ నేడు ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విప్లవాత్మక మార్పును స్వాగతిస్తూ అన్ని జిల్లాల్లోని బలహీన వర్గాల నాయకులు, మేధావులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. నిర్ణీత గడువులో కులగణన చేసిన అధికార యంత్రాంగాన్ని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కులగణనకు స్ఫూర్తినిచ్చిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

**వివరాలు ఎందుకివ్వలేదో కవిత ప్రశ్నించాలి!**

కులగణనకు కొన్ని కుటుంబాలు సహకరించలేదని మంత్రి పొన్నం వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో ఎమ్మెల్సీ కవిత మాత్రమే సర్వేలో తమ కుటుంబ వివరాలు ఇచ్చారని తెలిపారు. సర్వేలో భాగస్వామ్యం కాని వారిని ఎందుకు పాల్గొనలేదో కవిత ప్రశ్నించాలని కోరారు. కుల గణన విషయంలో ఎదైనా సలహాలు సూచనలు ఇస్తే ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ వినడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగాయని అనిపిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇది పార్టీ పరంగా జరిగిన సర్వే కాదనీ ప్రభుత్వ పరంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# కల్యాణ కమనీయం

- ఘనంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం
- స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కార్పొరేటర్ కె జగన్



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** కొండపై భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం తదితరులు పాల్గొన్నారు.





## లైంగికదాడి కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనికి చెందిన బాలికపై లైంగికదాడి చేసిన కేసులో ఓ ముద్దాయికి 20 సంవత్సరా ల కారాగార శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూతూ జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు వెల్లడించారు. జగిత్యాలపట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనికి చెందిన బాలికపై నిందితుడు సుంకల శ్రీనివాస్ (21) లైంగికదాడికి పా ల్పడ్డారు. ఈ ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు కాగా, జగిత్యాల పట్టణ సీఐ జయేశ్ రెడ్డి కేసు నమోదు చేశారు. డీఎస్పీ వెంకట రమణ, డీఎస్పీ ప్రకాశ్ కేసును విచారించారు. ఫస్ట్ ట్రాక్ స్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా సాక్షులను విచారించిన జిల్లా న్యాయమూ ర్తి నీలిమ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, రూ.2వేలు జరిమాన, బాధిత బాలికలకు రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణరావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డీఎస్పీ వెంకటరమణ, ఆర్.ప్రకాశ్ డీఎస్పీ, ఇన్స్పెక్టర్ జయేశ్ రెడ్డి, సీఎం ఎస్ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సీఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, శ్రీధర్ ను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## మల్యాలలో కుక్కల మృతి కలకలం



**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండల కేంద్రంలో సోమవారం రెండు వీధి కుక్కలు అకస్మాత్తుగా చనిపోయాయి. పోచమ్మవాడ, తూర్పువాడ వీధుల్లో స్థానికులు చూస్తుండగానే ఏదో వ్యాధి సోకినట్టుగా కింద పడిపోయి అక్కడికక్కడే చనిపోయాయి. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. కుక్కలకు తిండి, నీరు సరిగ్గా దొరకక చనిపోయాయో? లేక ఏదైనా వ్యాధి సోకి చనిపోయాయో? అర్థం కావడం లేదని స్థానికులు అనుకుంటున్నారు. పరిశుద్య కార్మికులకు సమాచారం అందించగా వారు వచ్చి కుక్కలను తొలగించారు.



## వాణినికేతన్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవి కటాక్షంతో విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, శోభ, లావణ్య, సునంద, కళ్యాణి, మౌనిక, జలజ, శాంత, పద్మ, రేణుక, స్వాతి, మహాలక్ష్మి, షమీమా పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండల కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్యే సత్యం సైనికుడు నక్క అనిల్ మండలంలోని బల్వంతాపూర్ గ్రామ క్రికెట్ టీమ్ ని ప్రోత్సహించిడానికి క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు. పోతారంలో జరుగుతున్న క్రికెట్ టోర్నీలో గ్రామ జట్టు పాల్గొనట్లు అనిల్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని, యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామంతోపాటు నియోజకవర్గానికి వన్నె తేవాలని కోరారు. క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో జెర్సీలు పంపిణీ చేసినట్లు అనిల్ తెలిపారు.



కలంజ్యోతి 3
మంగళవారం 04.02.2025 Local News

# ప్రజలకు నమ్మకం కల్పించాలి

## ఎస్పీ అశోక్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** ఫిర్యాదుదారులకు భరోసా, నమ్మకం కల్పించాలని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వ్యవస్థ కీలకం

శాంతిభద్రతలతో పాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో పోలీస్ వ్యవస్థ కీలకమని భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈ డీమొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, రామకృష్ణ , వేణు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

క్యాన్సర్ తో మృతిచెందిన ఎస్ఐ రాజమౌళి కుటుంబానికి ఎస్పీ అశోక్ కుమార్ రూ.4 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. 2012 పోలీస్ ఎస్ఐ బ్యాచ్ కి చెందిన తోటి మిత్రుడు రాజమౌళి 2018 సంవత్సరంలో క్యాన్సర్ తో మృతిచెందాడు. అతడి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న 2012 పోలీస్ ఎస్ఐ బ్యాచ్ చెందిన మిత్రులు అందరు కలిసి రూ.4 లక్షలు సమకూర్చారు. వాటిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా రాజమౌళి సతీమణి, కూతురుకి అందజేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, వేణు, రహీమ్ పాల్గొన్నారు.





# మనవారికో నీతి.. మందికో నీతి!?

## పదవులే నిబంధనలను మార్చుతాయా?

**కలంజ్యోతి, నిర్మల్ :** వడ్డించేవాడు మనవాడైతే చాలు అన్న చందంగా ఉంది జిల్లా అధికారుల తీరు. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలతో సోమవారం ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా అధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. నాలుగు రోజుల క్రితం ఒక వివాహితతో రెడ్ హాండెడ్ గా పట్టుబడిన కలెక్టర్ సీసీని కాపాడే విషయంలో మాత్రం అధికార యంత్రాంగం పోటీ పడింది. గతవారం స్థానికంగా ఉన్న ఒక టౌన్ షిప్ లో కలెక్టర్ కార్యాలయంలో క్యాంప్ క్లర్క్ గా ఉన్న ఓ వ్యక్తి మరో వివాహితతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. వారిని పట్టుకున్న వాళ్లు ఈ సమాచారాన్ని పోలీసులకు అందించారు. ఇందుకు సంబంధించి వీడియోలు, ఫోటోలు కూడా ఉన్నాయి. అయితే పోలీసులు మాత్రం సదరు అధికారిపై చర్యలకు బదులు రికార్డు చేసిన ఆధారాలను బలవంతంగా డిలీట్ చేయించారు. ఇక ఈ కేసు విషయమై అధికారులంతా ఒక్కటయ్యారు. కేసుకు సంబంధించిన వివరాల కోసం పోలీసు అధికారులను సంప్రదిస్తే సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. కాగా, పత్రికల్లో వార్తలు ప్రచురితం కాగానే సదరు అధికారిని విధుల నుంచి తప్పించారు తప్ప చర్యలు తీసుకోలేదు. సాక్షాత్తు కలెక్టర్ కార్యాలయ ఉద్యోగిపై చర్యలు తీసుకోని అధికార యంత్రాంగం, ఉపాధ్యాయులపై మాత్రం కేవలం 24 గంటల్లో తీసుకున్నారు. ఈ వ్యవహారాలను గమనిస్తున్న ప్రజానీకం తమవారికో నీతి, ఇతరులకో నీతి.. అనుసరించటంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



# పుస్తకాలు జ్ఞాన భాండాలు



**కలంజ్యోతి, నిర్మల్ :** పుస్తక పఠనం వల్ల జ్ఞానం పెరుగుతుందని, సంస్కృతీ సంప్రదాయాలు అలవడతాయని వక్తలు అన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక జేవీఎన్ఆర్ విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం సంచార పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ అర్బన్, రూరల్ మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు, కుబీర్ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, ప్రముఖ కథా రచయిత, ఎన్బీటీ అనువాదకులు టి సంపత్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ మణికుమారి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యశాలలో అతిథులు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు ఎంతో జ్ఞానం సమకూరుతుందన్నారు. పాఠ్య పుస్తకాలే కాకుండా పాఠ్యాంశాన్ని ఏ పుస్తకంలో నుండి తీసుకున్నారో ఆ మూల గ్రంథం చదవడం వల్ల అమితమైన జ్ఞానం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యశాల విషయ నిపుణులు కొండూరు పోతన్న, గోపినేని రవీందర్, డీఎస్ఓ వినోద్ కుమార్, ఉపాధ్యాయుడు కడారి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడికి గాయాలు

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మండ నరేందర్ వృత్తి రీత్యా సోమవారం ఉదయాన్నే తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లాడు. ఈక్రమంలో తాటిచెట్టు పై నుంచి మోకు జారి కింద పొలంలో పడ్డాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించాలని వారు కోరారు.





# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని నూకపల్లి అర్బన్ కాలనీ సమీపంలో గల శ్రీసరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ఉదయం గణపతి పూజ, అభిషేకం, అర్చన, సరస్వతి హవనం, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం, విజయ కంకణధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# తెలంగాణపై కేంద్రం వివక్ష

## కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి చేకూర పోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరగలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సదానందం, నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, బొంగునూరి కిశోర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, షేక్ రఫియా బేగం, కడియాల ఇందిరా, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## సమస్యల సత్వరం పరిష్కరించాలి

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడూ పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీఓలు మధుసూధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, అధికారులు, పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలో నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు ఆడువాల లక్ష్మణ్, బాల ముకుందం, దుమల రాజ్ కుమార్, బోనగిరి నారాయణ, ప్రభాత్ సింగ్ ఠాగూర్, మతీన్, పోతునుక మహేష్, రామకృష్ణ రెడ్డి, తొలిప్రేమ శ్రీనివాస్, రంగు మహేష్, ఎంఏ ఆరిఫ్, వంశీబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి, చిట్ల మనోహర్, జంగిలి శశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**కలంజ్యోతి, నెక్కొండ :** తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని యూత్ కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ అన్నారు. నెక్కొండ మండలం అంబేద్కర్ సెంటర్లో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రశాంత్ మాట్లాడుతూ బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బక్కి నరేష్, బోడ ప్రవీణ్, రావుల తిరుపతిరెడ్డి, రామారావు, రాము, కొమ్ము దయాకర్, అన్వేష్, సూర్య, కార్తీక్, వీరన్న, సంతోష్, మహేందర్, అఫ్జల్, వెంకన్న పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం

**కలంజ్యోతి, నిర్మల్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణపై వివక్షకు నిరసనగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 2025 26 సంవత్సర బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు ఉన్నా కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. బీజేపీ పాలిత ప్రాంతాల రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.





## కాంగ్రెస్ పార్టీ నిరసన.. రాస్తారోకో

**కలంజ్యోతి, నర్సాపూర్ :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయంపై టీపీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ పిలుపు మేరకు నర్సాపూర్ పట్టణంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల మాట్లాడుతూ తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి, నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

కలంజ్యోతి 5
మంగళవారం 04.02.2025

# భక్త జన సంద్రం.. బాసర క్షేత్రం

## భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు



**కలంజ్యోతి, నిర్మల్ :** వసంత పంచమి పర్వదిన సందర్భంగా బాసర శ్రీజ్ఞాన సరస్వతీ ఆలయం జన సంద్రంగా మారింది. రాష్ట్రం నుంచే కాకుండా పలు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పటిష్ఠ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. అమ్మవారి జన్మదినం వసంత పంచమి కావడంతో అమ్మవారిని భక్తులు భారీగా దర్శించుకున్నారు. వేకువ జామున అభిషేకం అనంతరం సరస్వతి అమ్మవారికి ఆలయ వైదిక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించింది. నాలుగు అక్షరాభ్యాస మండపాలలో తమ చిన్నారులకు అక్షర శ్రీకార పూజలు నిర్వహించారు. వేకువ జామున నాలుగు గంటల నుంచి ప్రారంభమైన అక్షర శ్రీకార పూజల నేపథ్యంలో మిగతా అర్జిత సేవలన్నీ రద్దు చేశారు. ఉదయం 2 గంటలకే ఎస్పీ జానకి, నిర్మల్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్



రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ లతో కలసి చేరుకున్నారు. గోదావరి ఘాట్ లు, క్యూలైన్లు, అక్షరాభ్యాస మండపాలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా దగ్గరుండి భక్తులకు శాంతి భద్రతా లోపం ఏర్పడకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### కలెక్టర్ పూజలు

నిర్మల్ జిల్లా బాసర శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళికి కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ



దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎస్పీ జానకి షర్మిళ, అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, వసంత పంచమి వేడుకల ప్రత్యేకాధికారి, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్, ఇతర అధికారులు వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

# ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

## టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్



**కలంజ్యోతి, జనగామ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కిం గ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలపై కమిటీ సభ్యులు కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో దాదాపు 200 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని, వీరంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. జర్నలిజం మీద ఉన్న మక్కువతో ఈ వృత్తిలోకి వచ్చి ఎన్నో కష్ట నష్టాలకోర్చి నిత్యం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మందికి సొంత ఇండ్లులేక అద్దె గృహాల్లో ఉంటున్నారని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఇంటి స్థలం కేటా యించి ఇంటి నిర్మించి ఇవ్వాలన్నారు. ఇందుకు కలెక్టర్ రిజ్వాన్ బాషా సైతం సానుకూలంగా స్పందించినట్టు నరేందర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన జనగామలో ఇప్పటివరకు జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదని విచారకరం అన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించి భవనం నిర్మిం చాలని కోరారు. అప్పటివరకు కలెక్టరేట్ లోని ఏదైనా ఖాళీగా ఉన్న గదిని ప్రెస్ క్లబ్ కు కేటా యించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యాటన సందర్భంగా రెండు పార్టీల ఘర్షణలో గాయపడిన టీవీ 9 జర్నలిస్ట్ ఉపేందర్ విషయాన్ని కలెక్టర్‌కు వివ రించడంతో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిచర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నె ఉపేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రమేష్‌యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, చెల్లోజు నవీన్ చారి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



# కేరళ మోడల్ స్కూల్స్ వసంత పంచమి వేడుకలు

**కలంజ్యోతి, వేములవాడ :** వేములవాడ పట్టణంలోని సాయి నగర్, ఉపగడ్డ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్ లో వసంత పంచమి పర్వదినం వేడుకలను వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య బుద్ధిని ప్రసాదించే సరస్వతి దేవి పుట్టినరోజు అయినటువంటి వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే ఆ అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సందర్భంగా ఆకాంక్షించారు.



# నర్సంపేట డఫ్ఫోడిల్స్ లో..

**కలంజ్యోతి, నర్సంపేట :** నర్సంపేట పట్టణం మల్లంపల్లి రోడ్డులో ఉన్న డఫ్ఫోడిల్స్ హైస్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలు వేసిన అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్ పాల్గొని వసంత పంచమి విశిష్టత గురించి విద్యార్థులకు తెలియ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**కలంజ్యోతి, కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని వడ్రంగి వీధిలో గల పురాతన హనుమా న్ దేవాలయమునకు ఆలయ అభివృద్ధి కమిటీని పూజారి కంచర్ల గంగాచారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కంచర్ల రాజ మురళి, గౌరవ అధ్యక్షులు అంకం జనా ర్ధన్, ఉపాధ్యక్షులు ఒడ్నాల గంగమ ల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొండూరి సురేష్, సహాయ కార్యదర్శి బల్ల చిన్న అంజయ్య, కోశాధికారి కంచర్ల రామస్వామి, సలహాదారులు కార్యవర్గ సభ్యులు గా జగిడి దేవరెడ్డి, చింతల రవి, కంచర్ల బ్రహ్మచారి, ఉదారం వెంకటస్వామి, బైరి ప్రశాంత్, కొత్తూరి స్వామి వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పూజారి గంగాచారి తెలిపారు. ఈ సం దర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవకాశాన్ని అదృష్టంగా భావిస్తూ ఈ పురాతన ఆంజనేయ స్వామి ఆలయమును భగవంతుని సేవగా భావించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.